రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



పాఠశాలకు రాలేదని | **చిన్నారులకు నాలుగు గంటలు పనిష్మెంట్**

**స్కూలు బయటే నుంచోబెట్టిన ప్రిన్సిపాల్**

**తల్లిదండ్రుల ఆందోళనతో లోపలికి అనుమతి**



పాఠశాల గేటు ముందు నిరీక్షిస్తున్న విద్యార్థులు

**కొడంగల్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణ సమీపంలోని ఉడిమేశ్వరం బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే.. ఉడిమేశ్వరం రోడ్‌లోని దౌల్తాబాద్ బీసీ గురుకుల పాఠశాలలో దసరా సెలవులకు వెళ్ళిన విద్యార్థులు ఒకరోజు ఆలస్యంగా వచ్చారు. దీంతో ఆగ్రహించిన ప్రిన్సిపాల్ వారికి పనిష్మెంట్‌గా తరగతి గదుల్లోకి అనుమతించలేదు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు గేట్ బయటనే ఉండమని ఆదేశించారు. సమాచారం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ తీరుపై ఆగ్రహించారు. మిగతా 4లో

# అభివృద్ధికి ఆమడదూరం




**ప్రజాప్రతినిధులు లేని ఎల్లంపేట మున్సిపాల్టీ**

**ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు**

**ఖజానాకు ఆదాయంపైనే దృష్టి**

**అస్తవ్యస్తంగా రహదారులు**

**కనీస సదుపాయాలూ కరువే**

**మేడ్చల్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ఎల్లంపేట పట్టణం అభివృద్ధికి ఆమడదూరంలో నిలుస్తోంది. మేజర్ పంచాయతీగా ఉన్న ఎల్లంపేటకు ఏడాది క్రితం మున్సిపాల్టీ హోదా కల్పించారు. ఇక్కడి స్థానిక సంస్థలన్నింటినీ రద్దు చేసి పరిసరాల్లోని 14 గ్రామాలను కూడా ఇందులో విలీనం చేశారు. ఈ పరిణామంతో తమ గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తాయని, రహదారులు సుందరీకరించబడతాయని స్థానికులు సంబరపడ్డారు. పరిపాలనా పరంగా ఈ మార్పులు జరిగి ఏడాది అవుతున్నా స్థానికులకు ఒరిగింది ఏమీ కనిపించటం లేదు. దీర్ఘకాలంగా తిష్టవేసిన సమస్యలన్నీ యథాతథంగానే ఉన్నాయి. కనీసం ప్రాథమిక అవసరాల కోసం మొరపెట్టుకోవటానికి గతంలో కళ్లముందు పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కనిపించేవారు. పంచాయతీలను రద్దు చేసి మున్సిపాల్టీలో విలీనం చేసిన తర్వాత కనీసం తమ ఇబ్బందులు వినే నాధుడు కనిపించటం లేదని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఎల్లంపేట మున్సిపాల్టీకి పాలకవర్గం లేదు. మున్సిపల్ ఎన్నిక జరగకపోవడంతో ప్రజాప్రతినిధులు లేక అధికారుల పాలనే సాగుతోంది. అన్ని మున్సిపాల్టీల మాదిరి ప్రతినెల సర్వసభ్య సమావేశాలు, ప్రజా సమస్యలపై చర్చలు ఏమీ నిర్వహించే అవకాశం లేకపోవడంతో అధికారులు సిబ్బంది ఇష్టారాజ్యంగా ఉంటోంది. అవినీతికి తెరలేపి భారీగా వసూళ్లకు పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టిపిఓ)ను పదిరోజుల క్రితం ఏసీబి అధికారులు వలపన్ని అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఇక్కడికి పూర్తి స్థాయి టిపిఓ ను నియమించలేదు. మేడ్చల్ టిపిఓనే ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇక మున్సిపల్ కమిషనర్ విషయానికొస్తే ఆయన కూడా ఇక్కడికి బదిలీ అయి 20 రోజులే అవుతోంది. ప్రజా సమస్యలపై అధ్యయనానికి అధికారులు ఏనాడూ క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవు. ఏటా వివిధ పన్నుల రూపంలో ఏటా 50 లక్షల రూపాయల ఆదాయం సమకూరే మున్సిపాల్టీ పరిధిలో మిగతా 4లో




**స్థానిక సంస్థల కేటగిరీల తీరుపై తీవ్ర ఆగ్రహ జ్వాల**

**అన్ని పార్టీల్లోనూ అయోమయం**

**ఖంగుతింటున్న 'జనరల్' ఆశావహులు**

**బిసి,ఎస్‌సి వర్గాలలోనూ అసంతృప్తి..**

**పొంతన లేకుండా కేటాయించారని మండిపాటు**

**షాద్‌నగర్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ఎన్నికలు అంటేనే ఆశ నిరాశల ఆరాటం. టికెట్ల కోసం పోటీలోనైనా, గెలుపు బాటలోనైనా విజయం ఒక్కరినే వరిస్తుంది. షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార పార్టీ ఆశావహులకు రిజర్వేషన్ల దగ్గరే గండిపడింది. ఎంతో కాలంగా ఎదురు చూపుల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఖరారైందన్న ఆనందం కంటే రిజర్వేషన్‌ల వ్యవహారం ఆశావహులకు మనశ్శాంతి లేకుండా చేసింది. దీంతో వీటి ప్రామాణికతపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

2015లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ఫరూక్ నగర్ జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను ఎస్టీ మహిళలకు కేటాయించారు. ఈ క్రమంలో అప్పట్లో జెడ్పిటిసిగా అరుణ నాయక్, ఎంపీపీగా బుజ్జి నాయక్ పనిచేశారు. 2020 లో ఈ రెండు స్థానాలు జనరల్ కేటగిరిలోకి వచ్చాయి. ఈ ప్రకారం ఈ విడత బిసి కేటగిరిలోకి రావాలి, లేదా ఎసీకు కేటాయించాలి.. ఈ రెండు జరగకుండా ఈసారి కూడా ఎస్టీలకే కేటాయించడం పట్ల రిజర్వేషన్ నిర్ణయ ప్రక్రియపై అనుమాలు వ్యక్తమవుతున్నాయి.

ఎస్టీ కేటగిరికి సంబంధించి అధికార పార్టీలో పోటీ చేయగల సత్తా ఉన్న మహిళలు ఎవరూ కనిపించటంలేదు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని కీలక గిరిజన నాయకులంతా బీఆర్ఎస్ వైపు ఉన్నారు.

ఈ నేపథ్యంలో అధికారులు ఏ లెక్క ప్రకారం ఈ రిజర్వేషన్లు నిర్ణయించారని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ జనాభా ప్రాతిపదికగా తీసుకున్నా బీసీల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అలాగే రిజర్వేషన్ల కేటగిరి ప్రకారం చూసిన బీసీలకు తాజాగా 42 శాతం కోటా ఉంది.

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు మొత్తం 12 ఉన్నాయి. వీటిలో జనరల్ కేటగిరికి మూడు స్థానాలు దక్కగా.. ఏకంగా నాలుగు స్థానాలు ఎస్టీలకే కేటాయించారు. ఇందులోను రెండిట్లో ఎస్టీ మహిళలు ఉన్నారు.

ఇక బీసీలకు కేటాయించిన ఐదు స్థానాలలో ఒకటి మహిళకు దక్కింది. మిగతా నాలుగు స్థానాలైన కొందుర్గు, కేశంపేట, చౌదరిగుడా ప్రాంతాలలో అధికార పార్టీకి ఆ స్థాయి నాయకులే కనిపించడం లేదు. పోనీ జనరల్ కేటగిరిలో బీసీలకు ఇద్దామన్న ఆ కేటగిరీలో ఇప్పటికే చాలామంది ఆశావాహులు ఉన్నారు.

ఈ నేపథ్యంలోతమకు ఎక్కడ న్యాయం జరిగిందని బీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. జనరల్ కేటగిరీకి చెందిన నాయకుల బలం ఉన్న చోట బీసీలకు, బీసీల బలం ఉన్నచోట ఎస్టీలకు, ఎస్టీలకు ఉన్నచోట ఇంకొకరికి.. ఇలా ఏ విధంగానూ పొంతన లేకుండా రిజర్వేషన్లను నిర్ణయించడంతో ఆయా ప్రాంతాలలో నాయకుల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇంతకాలం పెట్టుకున్న ఆశలన్నీ ఒక్కసారిగా బూడిదలో కలిసిపోవడంతో స్థానిక సంస్థల సమరం అయోమయంగా మారింది. మరి అధికార పార్టీ ఈ విపత్కర పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందో వేచి చూడాలి.

# కీలక పోస్టులు ఖాళీ

**మండల పరిషత్ కార్యాలయంలో వేధిస్తున్న సిబ్బంది కొరత**

**ఎన్నికల బాధ్యతలన్నీ ఇన్‌చార్జిలకే..**

**రాజకీయ పక్షాల్లో అయోమయం**




**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మాడ్గుల మండలం పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా మారింది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి స్వగ్రామం అవడంతో ఇక్కడ రాజకీయంగా ప్రాముఖ్యత ఉంటుంది. మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. సూపర్‌నెట్ డిప్యూటేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉన్నాయి. మండలంలోని అందుగుల, నల్లవారిపల్లి, ఇర్విన్, దొడ్లపహాడ్ గ్రామల పంచాయతీ కార్యదర్శులు ఇటీవల ఉన్నత ఉద్యోగాలు రావడంలో రాజీనామ చేసి వేలిపోయారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ పద్మావతి కలెక్టరేట్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వెళ్లారు. దీంతో ఎంపీడీవో ఇన్‌చార్జి బాధ్యతలను ఎంపీఓ వేజన్నకు అప్పగించారు. అంతంత మాత్రంగా ఉన్న సిబ్బందితోనే కార్యాలయ పనులన్నీ నెట్టుకొస్తున్నారు. మండలంలో 34 గ్రామ పంచాయితీలు ఉన్నాయి.

స్థానిక ఎన్నికల సందర్భంగా మండలంలో 14 ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరనున్నాయి. ఈ తరుణంలో కీలకమైన అధికారులు లేకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల సందేహాలను నివృత్తి చేసేవారు లేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు చేస్తున్న కార్యదర్శులు వారికి కేటాయించిన గ్రామలలోనే విధులు నిర్వహిస్తారు. ఇలా అయితే వారి ఇన్‌చార్జి గ్రామల పరిస్థితి ఎ వి ం ట ని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల వేళ మాడ్గుల మండలంలో ఎంపీడీఓ, కార్యాలయ సిబ్బందిని, పంచాయతీ కార్యదర్శలను వెంటనే నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైలులో దుండగుడి ఘాతుకం!

**- ఇద్దరు అన్నదమ్ముల్ని కిందకు తోసివేత**

**- ఒకరు మృతి.. ఇంకొకరికి తీవ్ర గాయాలు**

**ఘట్‌కేసర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రైలు నుంచి అన్నదమ్ములైన ఇద్దరు వ్యక్తులను ఓ దుండగుడు కిందకు తోసివేయడం కలకలం సృష్టించింది. కింద పడి పోయిన ఇద్దరిలో తమ్ముడు అక్కడికక్కడే మృతిచెందగా అన్నకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ నుంచి కాజీపేట్‌కు వెళ్తున్న రైలు నెంబర్: 12721 దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని బైరాగఢ్ హుజూర్‌కు చెందిన ఇద్దరు అన్నదమ్ములు ప్రయాణిస్తున్నారు. అర్ధరాత్రి 12:50 గంటల సమయంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి వారిద్దరిని అకస్మాత్తుగా కిందకు తోశాడు. ఈ ఘటనలో కిందపడిపోయిన హర్ధ్‌చంద్‌వానీ ప్రాణాలు కోల్పోగా..అతని సోదరుడు తీవ్రంగా గాయపడ్డాడు. నిందితుడిని స్థానికులు పోలీసులకు అప్పగించారు. చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. హర్ధ్‌చంద్‌వానీ మృతదేహాన్ని సికింద్రాబాద్ జీఆర్‌పి ఇన్‌స్పెక్టర్ బి.సాయీశ్వర్‌గౌడ్ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మతిస్థిమితం లేని వ్యక్తిగా కనిపిస్తున్నాడని.. అతని వద్ద ఏలాంటి గుర్తింపు ఆధారాలు లేవని పోలీసులు పేర్కొన్నారు.



హర్ధ్‌చంద్‌వానీ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఆర్‌పిఎఫ్ పోలీసులు

**వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం**
వికారాబాద్ కలెక్టర్
పలు చోట్ల ఘనంగా జయంతి వేడుకలు 4

**కొమరం భీంకు అధికారుల నివాళి** 4



## ఎటిసి సెంటర్‌లో కలెక్టర్ తనిఖీ

**థియరీ క్లాసుల తీరుపై ఆరా**

**వర్క్‌షాపు రూఫ్ లీకేజీ రిపేర్లకు ఆదేశం**




ఐటిఐలో ఎటిసి సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** అల్వాల్‌లోని ప్రభుత్వ ఐటిఐలోని నూతనంగ ప్రారంభించిన ఏటిసి సెంటర్‌ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించి పరిశీలించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా అల్వాల్ మిగతా 4లో



అలయ్‌బలయ్ కార్యక్రమంలోపాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్,పాల్గొన్న తదితరుల దృశ్యం

# ప్రభుత్వానికి హామీల సోయి లేదు

**కొట్లాడకుండ అమలు జరిగే పరిస్థితి లేదు**

**అలయ్‌బలయ్‌లో ఎంపి ఈటల రాజేందర్**

**శామీర్‌పేట, అక్టోబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు నాయిబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణుల కమిటీ హాల్ వద్ద వారి ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్‌ను నాయిబ్రాహ్మణులు అలయ్‌బలయ్ చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు 200యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగే దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రభుత్వానికి హామీల పట్ల సోయి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం కొట్లాడకుండ అమలు జరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో తాను మాట్లాడుతానని ఎంపి ఈటల అన్నారు. నాయిబ్రాహ్మణుల కమిటీ హాల్‌కు ప్రహరీగోడ, బోర్ ఏర్పాటు చేయాలని కోరటం జరిగిందని, వాటిని ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. కరోనా కష్టకాలంలో మీ ప్రాణాన్ని ఫణంగా పెట్టి నాయిబ్రాహ్మణులు ప్రజలకు సేవలు అందించారని, తాను కూడ ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటానని మాట ఇస్తున్నట్లు ఎంపి ఈటల రాజేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సత్యం,నాయకులు రమేశ్, గోపాల్, బాలకృష్ణ, బిక్షపతి, రాకేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




ట్రిపుల్‌ఆర్ బాధితుల రైతు గోస కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# రైతుల భూములపై రేవంత్ డేగ కన్ను

**-అభివృద్ధికి అడ్డుకాము..రైతులకు నష్టం జరుగకుండా చూడాలి**

**-ట్రిపులార్ రైతు గోస కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి**

**వికారాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త :** రైతుల భూములపైనే సీఎం రేవంత్‌రెడ్డి కన్నుశారని, రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఎంతదూరమైన వెళ్తుందని మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో ట్రిపులార్ బాధిత రైతులు ఏర్పాటు చేసిన రైతు గోస కార్యక్రమానికి ఆమె హాజరై వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుపై ఎంత మమకారం ఉంటుందో..రైతులకు భూమిపై అంతే మమకారం ఉంటుందన్నారు. ట్రిపులార్ బాదిత రైతులు బాదపడుతున్నారని ... వారిని ఓదార్చి ధైర్యం చెప్పాలని కేసీఆర్, కేటీఆర్‌లు మమ్మల్ని ఇక్కడికి పంపించారన్నారు. అభివృద్ధికి వ్యతిరేకం కాదని, రైతులకు నష్టం జరుగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలన్నారు. వికారాబాద్, నవాబుపేట, మోమిన్పేట, పూడూరు మండలాల ట్రిపులార్ రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. ట్రిపులార్ పై స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్, మంత్రులు సైతం బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తూ రైతుల ను గోస పెడుతున్నారని మండిపడ్డారు. స్థానిక తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు సైతం ఈ విషయంపై పూర్తి క్లారిటీ లేదని చెబుతున్నారన్నారు. ట్రిపులార్ పై ఎలాంటి సందేహాలు ఉన్నా హెచ్‌ఎండీఏ కార్యాలయానికి వచ్చి చెప్పాలన్నారని, రైతుల ం అక్కడికి వెళ్లనివ్వకుండా పోలీసులు రైతుల ను దొంగల్లా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ట్రిపులార్ బాదిత రైతుల ం పోలీసులు పోలీసులు రైతుల ను దొంగల్లా అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 10 ఏళ్ల కాలంలో ఏ ఒక్క రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కేసీఆర్ మంచి ఆలోచనతో పని చేశారన్నారు. గతంలో మర్పల్లిలో వడగండ్ల వాన పడితే ఢిల్లీలో ఉన్నా నాకు కేసీఆర్ ఫోన్ చేసి మర్పల్లి మండలంలో రైతులతో మాట్లాడి బరోసా కల్పించాలని చెప్పారని గుర్తు చేశారు. అప్పుడు వెంటనే అర్ధరాత్రి విమానంలో ఢిల్లీ నుంచి వచ్చి.. అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి తో కలిసి తెల్లవారు జామునే మర్పల్లికి వెళ్లి రైతుల ను పరామర్శించామని గుర్తు చేశారు. బాధ్యత ను విస్మరించి కాంగ్రెస్ పాలన చేస్తుందని దుయ్యబట్టారు. ట్రిపులార్ బాదిత రైతులు అందరు ఒక జేఏసీగా ఏర్పాడి లీగల్ గా ప్రణాళిక పరంగా పోరాటం చేయాలన్నారు. రైతులందరితో కలిసి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా స్వయంగా తనకు ఫోన్ చేయాలని ఫోన్ నెంబర్ కూడా ఇచ్చారు. పాత అలైన్మెంట్ ఎందుకు మార్చారో.. కొత్త అలైన్మెంట్‌తో రైతులకు లాభమా.. నష్టం ఏమిటని పూర్తి స్థాయిలో వివరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, చిట్టిగిద్ద గ్రామంలో ట్రిపులార్ బాదిత రైతులు రైతు గోస కార్యక్రమం ఏర్పాటు చేయడం బాధాకరం అన్నారు. భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేద రైతుల పొట్ట కొట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. ట్రిపులార్ రైతుల పట్ల ఎమ్మెల్యే, స్పీకర్, మంత్రులు సైతం స్పందించక పోవడం బాదాకరమన్నారు. ఇష్టా నుసారంగా పాలన చేస్తూ రైతుల ను హరి గోస పెడుతున్నారన్నారు. ఫ్యూచర్ సిటీ అని చెబుతున్నారు..కాని ఆయనకే మిగతా 4లో



నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు

## పెరిగిన బస్ చార్జీలపై భగ్గుమన్న బిఆర్ఎస్

**మంచాల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మంచాల మండలం జాపాలలో పెరిగిన బస్ చార్జీలకు వ్యతిరేకంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ నేతలు దుయ్యబట్టారు. పెంచిన బస్సు చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేకత కారణంగా రాబోవు స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందని అన్నారు. ఈ ఆందోళనలో జాపాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుదుతల నాగరాజు, కార్యదర్శి హనుమండ్ల సంజీవ, నాయకులు బియ్యని సతీష్, బకున చంద్రకాంత్, బకున సోమేష్, గణేష్, సుదర్శన్, రాజు, సీనియర్ నాయకులు యాదయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధులపై అవగాహన అవసరం

**మంచాల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మంచాల గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు హెచ్.ఐ.వి, ఎయిడ్స్, క్షయ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. వై.ఆర్.జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ పథకం కింద జిల్లా కోఆర్డినేటర్ టి.రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. క్షయ అంటు వ్యాధి అని ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారికి వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతిరోజు సాయంకాలం వేళలో దగ్గు, జ్వరం, బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేసి తగిన మందులు ఇస్తారని చెప్పారు. హెచ్.ఐ వి ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని వివరించారు. అక్రమ లైంగిక సంబంధాలకి దూరంగా ఉండాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, ఆరోగ్య పరంగా పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోఆర్డినేటర్ రామిరెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఉపాధ్యాయ బృందం, లింక్ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు ఇకెవైసి పూర్తి చేయాలి

**జిల్లేడు చౌదరిగూడెం, అక్టోబరు 7, ప్రభాతవార్త :** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు సంబందించిన ఈకెవైసిసి పూర్తి చేయాలని ఈసి లక్ష్మారెడ్డి ఆదేశించారు. గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు కూలీలతో ఫోటో క్యాప్చరింగ్ చేసి ఈకెవైసిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. తద్వారా కార్మికుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయని పేర్కొన్నారు.

## నేడు యాచారంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

**యాచారం,అక్టోబర్ 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎండగట్టడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యాచారం గ్రామంలో పర్యటించి ప్రచారం చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కర్నాటి రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఓ ప్రకటన తెలుపుతూ.. బుధవారం ఉదయం యాచారం గ్రామపంచాయతీలోని వార్డులలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాలను ఎండగడుతూ పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాచారం మండల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్నెకోట యాదొజి గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగరావు, గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా పల్లె నర్సింగరావు 5000 వేలు,ప్రేమ్ కుమార్ గౌడ్ 5000 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి కర్నె కోట శ్రీనివాస్, కర్నెకోట బంధులాల్, కర్నెకోట నరేష్, మహమ్మద్, సత్యం గౌడ్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నర్సింగ రావు, ప్రేమ్ కుమార్,గౌడ్,తదితరులు

## అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం

**కేశంపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని గుట్టల గడ్డ తండా కు చెందిన మాజీ స్కూల్ చైర్మన్ మూడవ లచ్చ నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000 వేలు, పాపిరెడ్డి గూడ తాజా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి 5000 వేల రూపాయలను అంత్యక్రియల నిమిత్తం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



మృతుడి కుటుంబానికి సాయం చేస్తున్న దృశ్యం

## తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

**-మండల విద్యాధికారి చంద్రశేఖర్**

**కేశంపేట అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఆర్థిక పరిస్థితులు బాగా లేక మధ్యలో విద్యను ఆపేసిన వారు, పదవ తరగతి ఫెయిల్ అయిన వారు, తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా తమ పదవ తరగతి పాస్ అవ్వాలని కోరిక ఉన్నవారు, చదువుకోవాలన్న తమ కోరికను నెరవేర్చుకుని సర్టిఫికెట్ పొందవచ్చు అని కేశంపేట మండల విద్య అధికారి ఎం చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సర్టిఫికేటు రెగ్యులర్ ఎస్ఎస్సి బోర్డు సర్టిఫికెట్ తో సమానమైన విలువ కలిగి ఉంటుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని కేశంపేట మండలంలో గల శిలీలీబీళిజెడ్పిహెచ్ఎస్ కొత్తపేట సెంటర్ ద్వారా ఈ అడ్మిషన్లు పొద్దవలసి ఉందని ఈ అవకాశం ఈనెల 13వ వరకు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశం కొరకు కోఆర్డినేటర్ ఎం చంద్రశేఖర్ ఎంఈఓని లేదా అసిస్టెంట్ కోఆర్డినేటర్ వి శ్రీనివాస్‌ని సంప్రదించవచ్చని అన్నారు. ఎవరికైనా ఏటువంటి సందేహాలు ఉంటే వాటి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 8309865919.

## సిజెఐ గవాయ్‌పై దాడి అప్రజాస్వామికం



ఆరుట్లలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**మంచాల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడికి నిరసనగా ఆరుట్లలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. గవాయ్‌పై దాడి అప్రజాస్వామికని ఆందోళనకారులు ఖండించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా నిందితుడైన రాకేష్ కిషోర్‌ని కఠినంగా శిక్షించి బార్ కౌన్సిల్ నుంచి పర్మినెంట్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కంబాల పల్లి భాస్కర్, అడ్వకేట్ మంకు మురళి, మాజీ ఎంపిటిసి చీరాల రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసఫ్‌అలీ, సలాం, అనంగల్ల పరమేష్, ప్రజాగళం దామెర భూపాల్, పున్నం రాము, నాయకులు బద్దు విజయ్, నాయకులు కొండిగారి శ్రవణ్, చీమర్ల మహేష్, పంది శేఖర్, జోగు వినోదకుమార్, చీమర్ల శివలింగం, రంజిత్ చీమర్ల నర్సింహా, చిందాం శ్రీశైలం, నూకం రాజు, వేదిరే రమణరెడ్డి, మంకు సురేష్, సాతిరి వెంకటేష్, దామెర శివ, మంకు వినోద్, రఫీక్, కొత్తపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అలంకారప్రాయం.. ఆ క్రీడా ప్రాంగణం







క్రీడా ప్రాంగణంలో తుప్పు పట్టిన పరికరాలు

**మంచాల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మంచాల గ్రామంలో గత ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన క్రీడా ప్రాంగణం నేడు బోసిపోయి ఉంది. నిర్వహణ లేక క్రీడా పరికరాలుతుప్పు పట్టి పోతున్నాయని అధికారుల పనితీరుకి ఈ క్రీడా ప్రాంగణమే నిదర్శనమని యువకులు అంటున్నారు. నేటి యువతకు క్రీడా స్ఫూర్తి ఎంతైనా అవసరమని దానివల్ల ఒత్తిడి లను తగ్గించుకునే, స్వీయ నియంత్రణ ఏర్పడుతుందని ఇకనైనా అధికారులు మేల్కొని మండల స్థాయిలో ఉన్న అన్ని క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తేవాలని కోరారు. తక్షణమే మరమ్మత్తులు చేసి, ఎప్పటికప్పుడు నిర్వహణ చేస్తూ యువతకు అందుబాటులోకి తేవాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జ్ఞానసరస్వతి విగ్రహాల పంపిణీకి సిద్ధం



పంపిణీకి సిద్ధంగా ఉన్న జ్ఞాన సరస్వతి విగ్రహమూర్తులు

**యాచారం, అక్టోబర్7, ప్రభాతవార్త :** గుణ సంపద గల వ్యక్తుల నిర్మాణానికి విద్యాలయాలు తోడ్పడాలి, తద్వారా దేశ భవిష్యత్తు ఉజ్వలమవ్వాలి అనే ఆశయ స్ఫూర్తితో జ్ఞాన సరస్వతి ఆలయం కార్యం నిర్వర్తిస్తుందని వ్యవస్థాపకులు సదా వెంకారెడ్డి అన్నారు. జ్ఞానసరస్వతి దేవాలయం, నందివనపర్తి ద్వారా అన్ని స్థాయిల విద్యాసంస్థలకు జ్ఞానప్రదాత, చదువుల తల్లి శ్రీ సరస్వతిమాత విగ్రహాలను అందివ్వాలనే సంకల్పం జరిగింది. 2018 సంవత్సరంలో మూడు రోజుల పాటు108 సరస్వతి మాత విగ్రహాలతో శ్రీసరస్వతి మహాయజ్ఞం నిర్వహించి తెలంగాణాలోని వివిధ విద్యాసంస్థలకు అందించబడ్డాయి. 2018 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ఏక కాలంలో 108 విగ్రహాలను వివిధ విద్యా సంస్థలలో ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అవార్డు అందజేయడం జరిగింది. 2018 నుండి ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 252 విద్యా సంస్థలకు అమ్మవారి విగ్రహాలు అందించబడ్డాయి... అడిగిన అన్ని విద్యాసంస్థలకు అమ్మవారి విగ్రహాలు అందించాలనే సదాశయంతో జ్ఞానసరస్వతి దేవాలయం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఆయా పాఠశాలలు అభ్యర్థన పత్రం అందజేసి, విగ్రహ ఏర్పాటుకు మండపం నిర్మాణం చేసుకున్న విద్యా సంస్థలకు, ఆలయ విద్యాసంస్థల సమన్వయ మండలి పరిశీలన తరువాత మాత్రమే జ్ఞానసరస్వతి సంస్థాన్ ద్వారా విగ్రహం అందించబడుతుంది. విద్యాసంస్థలకు అందించే సరస్వతి మాత రాతి విగ్రహాలు ఒరిస్సా రాష్ట్రం నుండి తెప్పించి, దేవాలయంలో వాయు ప్రతిష్ఠకు సంబంధించిన సంస్కారాలను పూర్తి చేసిన తరువాత మాత్రమే విద్యాసంస్థలకు అందిస్తారు. ఇప్పటి వరకు విగ్రహాలు పొందిన పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యాసంస్థలలో జరిగిన మార్పులు, తమ విద్యార్థులలో జరిగిన గుణ వికాసంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

..ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి
..టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్
..మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశ నియామకం
..అభినందించిన వైనం

**శామీర్‌పేట, అక్టోబరు 7, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సూచించారు. మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన దోసకాయల వెంకటేశ (ఉద్దెమర్రి మాజీ సర్పంచు) ను ఆయన అభినందించిన సన్మానించారు. మంగళవారం ఈ సందర్భంగ మర్యాద పూర్వకంగా మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన దోసకాయల వెంకటేశను, అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన తుంకి రమేశ్‌లను ఆయన సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రజలకు చేరే విధంగా మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. అదే విధంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిని, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డిని, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్‌రెడ్డిని, మేడ్చల్ ఏఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లను మర్యాద పూర్వకంగా వారిని పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ సన్మానించి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంసిపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు పట్టా బాలనర్సింహ్మా, భస్వారెడ్డి, బి.జగన్నాధం, అఖిలేష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వీరేశం, లక్ష్మణ్ ప్రసాద్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తుంకి వెంకటేశ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



దోసకాయల వెంకటేశను సన్మానించి అభినందించిన టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి



కాకు నూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



గ్రామంలో పర్యటిస్తున్న అధికారులు

**కేశంపేట అక్టోబర్ 7 ప్రభాతవార్త :** రాబోయే ఎలక్షన్ ను దృష్టిలో ఉంచుకొని ఎలక్షన్ కోడ్ సంబంధించిన విధి విధానాలపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం కాకునూరు, కొండారెడ్డిపల్లి గ్రామాలలో 12 మంది పోలీస్ సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన కేశంపేట సీఐ నరహరి,ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ కిష్టయ్య. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, సీఐ నరహరి మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్ల సమయాలలో ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడ వద్దని ప్రశాంతమైన వాతావరణంలో ఎలక్షన్ లను నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఎలక్షన్ల సమయం లో ఎవరైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా చేసిన వారిపై కఠిన చర్య లు తీసుకోబడతాయని తెలిపారు. ఎవరైనా అల్లర్లకు పాటు పడుతున్నట్లు ఎవరి దృష్టికైన వస్తే వెంబడే పోలీస్‌స్టేషన్‌కు ఫోన్‌ద్వారా సమాచారం అందించాలని సీఐనరహరి తెలిపారు.

## నిబంధనలు పాటించని షాపులు సీజ్

**బాణాసంచా వ్యాపారులకు అధికారులు హెచ్చరిక**

**తాండూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** దీపావళి పండగ సందర్భంగా ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పోలీసు, మున్సిపల్, ఫైర్ శాఖల అధికారులు స్పష్టం చేశారు. జనావాసాలకు దూరంగా బహిరంగ ప్రదేశాలలో, మైదాన ప్రాంతాలలో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మంగళవారం తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఫైర్ ఆఫీసర్ జలందర్‌రెడ్డిలు వేరు వేరుగా మాట్లాడుతూ.. దీపావళి పండగను పురస్కరించుకొని తాండూరు పట్టణంలో ఎక్కడపడితే అక్కడ జనావాస ప్రాంతాలలో టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయరాదని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్న తరువాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరి మానాలను, దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే కె మహేష్‌రెడ్డి తదితరులు

## టికెట్ రాలేదని నిరాశ వద్దు

**భవిష్యత్‌లో పార్టీ తగిన గుర్తింపు ఇస్తుంది**

**బిఆర్ఎస్ ఆశావహులకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల హితవు**

**పూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీనాయకులు సమిష్టిగా కృషిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల పత్తి మిల్లులో బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాం గ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత చాలా వచ్చిందని పేర్కొన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ తర ఫున పోటీ చేసేందుకు ఎంపిటిసి టిక్కెట్లు ఆశిస్తున్న వారి సంఖ్య భారీగా ఉన్నందున ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ ముఖ్యనాయకులు, గ్రామపెద్దల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటుచేసి ఎవరికో ఒకరికి ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతా వారు నిరాశ చెందకూడదని, భవి ష్యత్తులో వారికి పార్టీ మంచి గుర్తింపునిస్తుందని వివరించారు. గ్రూపు రాజకీయాలను పక్కన పెట్టి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషిచేస్తే మండల అధ్యక్షపీఠంతోపాటు జడ్పిటీసి స్థానాన్ని కూడా సునాయసంగా కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనీల్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ అజారుద్దీన్, మండల పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, అజీం, దేవనోనిగూడెం వెంకటయ్య, పి నర్సింహ్మారెడ్డి, ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, లక్కం సత్యనారాయణ, సిహెచ్ నర్సింహ్మా,రాంచం ద్రారెడ్డి, రమేష్‌గౌడ్, దయానంద్‌గౌడ్, రాజేందర్, భాస్కర్‌రెడ్డి, మణిక్యంగౌడ్, అమీర్‌అలీ, దయానంద్‌గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**పరిగి టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గంలో పెద్ద ఉమ్మంతల్ గ్రామంలో 60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు 420 హామీలు అమలు చేయలేదని మంగళవారం పరిగి మండలంలో కాంగ్రెస్ బాకీ కార్డ్ పత్రికను విడుదల చేశారు. ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ విజయం కోసం శ్రమించాలి గత ఎలక్షన్‌లో అన్ని సర్పంచి స్థానాలు ఎంపీటీసీ స్థానాలు ఎంపీపీ జెడ్పిటిసి బిఆర్ఎస్ కైవాసం చేసుకోవడం జరిగింది ఇప్పుడు కూడా అన్ని స్థానాలు బిఆర్ఎస్ ఐవాసం చేసుకోవడానికి పాటుపడాలి. కాంగ్రెస్ దొంగ మాటలు చెప్పి గద్దెపై కూర్చోవడం జరిగింది వచ్చే ఎన్నికల్లో పరిగి గడ్డపై బి ఆర్ఎస్ జండా ఎగరడం ఖాయం దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి. మాజీ ఎంపీపీ అరవింద్ రావు. మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపిటిసిలు. మాజీ సర్పంచులు. మండల బి ఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తుగా బైండోవర్

**కేశంపేట సీఐ నరహరి**

**కేశంపేట, అక్టోబర్7 ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలకు భంగం కలగకుండా కేశంపేట మండలంలో నేరచరిత్ర కలిగిన వారిని ముందస్తుగా మంగళవారం తహసిల్దార్ దగ్గర బైండోవర్ చేయడం జరిగిందని కేశంపేట సీఐ నరహరి తెలిపారు. అరెస్టు చేసిన వారిలో ధనగళ్ళ భానుచందర్ వృత్తి డ్రైవర్ కొత్తపేట, లిక్కి జంగయ్య వృత్తి కూలి కేశంపేట, కమ్మరి నరసింహా చారి వృత్తి వ్యాపారం నిర్దావెల్లి, గోసిగె మహేష్ వృత్తి డ్రైవర్ కేశంపేట, సిరిగిరి ఎల్ల స్వామి వృత్తి కూలి కేశంపేట, ఈ వ్యక్తులపై బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 126 ప్రకారం మంచి ప్రవర్తన కలిగి ఉండాలి మరియు శాంతి భద్రతలను ఉల్లంఘించకుండా ఉండేందుకు బాండ్ పేపర్ తీసుకొనబడిందని వీరు వచ్చే సంవత్సరకాలం పాటు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఒక్కరికి రూ.లక్ష జరిమానా విధించబడుతుందని, రాబోయే ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలో జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని సిఐ నరహరి తెలిపారు.



## కిడ్నాపైన వ్యక్తి ఆచూకి వెంటనే తెలియజేయాలి

**-బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవినాయక్**

**దౌల్తాబాద్,అక్టోబర్ 07,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని బోడమర్రిగడ్డ తండాకు చెందిన కిడ్నాపైన వ్యక్తి పాత్లవత్ రమేష నాయక్ ఆచూకీ వెంటనే తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవినాయక్ డిమాండ్ చేశారు. నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో కంటి దవాఖాన ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న పాత్లవత్ రమేష్ నాయక్‌ను మత మార్పిడి చేసుకోవాలని పలుమార్లు హింసిస్తూ..15 రోజుల కిందట పాత్లవత్ రమేష్ నాయక్‌ను మద్దూర్ మండల కేంద్రానికి చెందిన తాజుద్దీన్ కిడ్నాప్ చేసి ఆచూకీ తెలియకుండా చేయడం జరిగిందని, తాజుద్దీన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్రనాయకులు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం అండతో తాజుద్దీన్ అరాచకాలు కొనసాగిస్తున్నాడని ,మిస్సింగ్ అయిన రమేష్‌నాయక్ ఆచూకీ 48 గంటల్లో తెలియజేయాలనీ లేనిచో పెద్ద ఎత్తున ధర్నాలు,రాస్తారోకోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కళ్యాణ నాయక్,సీనియర్ నాయకులు నాగురావ్ నమాజీ,జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్,బీజేపీ నాయకులు పగడాకుల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి,బంటు రమేష్,కూంద్రు నర్సిములు,మదన్,సతీష్ ముదిరాజ్, పున్నంచంద్ లాహోటి,చీపిరి వెంకటయ్య,విజయభాస్కర్ రెడ్డి,రవినాయక్,అశోక్,బీజేపీ జిల్లా నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాత్లవత్ రమేష్‌నాయక్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు రవినాయక్

# పంట నష్టం వివరాలు నమోదు చేసుకోండి



వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి , ఎఒ తదితరులు

## జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం

**పూడూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** అధికవర్షాలకు పంటనష్టపోయిన రైతులు తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి నష్టపోయిన పంట వివరాలను నమోదు చేయించుకోవాలని వికారాబాద్ జిల్లా వ్యసాయ అధికారి రాజరత్నం సూచించారు. మంగళవారం జరిగిన రైతునేస్తం కార్యక్రమానికి పూడూరు రైతువేదికలో హాజరయ్యారు. అనంతరం మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో అధిక వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత నెలరోజులుగా కురిసిన భారీ వర్షాలకు 450 ఎక రాల పత్తిపంట నష్టపోయినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తులసీరాం, విస్తీర్ణ అధికారులు శివ, రాజకుమార్, రైతులు క్రాంతి, యాదయ్య, తిరుమలయ్య , అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.



డాక్టరేట్‌ను అందుకుంటున్న ఉపాధ్యాయుడు విఠల్ రాథోడ్

## డాక్టరేట్ సాధించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు

**కొడంగల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కృషి ఉంటే మనుషులు రుషులవుతారని మరోసారి రుజువు చేసాడు గిరిజన బిడ్డ. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన యూనివర్సిటీ అఫ్ హైద్రాబాద్ నుంచి పీహెచ్‌డీ ఏంటో నిరూపించాడు కొడంగల్ సమీపంలోని ఎంజేపీటీబీసీ వెల్ఫేర్ దౌల్తాబాద్ బాలుర పాఠశాల గురుకుల ఉపాధ్యాయుడు విఠల్ రాథోడ్. మంగళవారం బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ఆడిటోరియం, గచ్చియబోలిలో యూనివర్సిటీ అఫ్ హైద్రాబాద్ అధ్వర్యంలో నిర్వహిం చిన 25వ యూనివర్సిటీ కాన్వకేషన్‌లో హెచ్‌సీయూ వైస్ చాన్సిలర్ బి.జె రావు చేతులమీదుగా పిహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. బీసీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు విఠల్ రాథోడ్ డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల తోటి ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

## డివిజనల్ స్థాయి క్రీడాకారుల కోసం 10న ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

**మొయినాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** నియోజకవర్గస్థాయి క్రీడాకారులను ఎంపిక చేయడంలో భాగంగా మొయినాబాద్ మండలంలో ఈ నెల 10వ తేది శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మండల స్థాయి క్రీడల పోటిలను నిర్వహిస్తున్నట్లు మండల విధ్యాధికారి మల్లయ్య తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం మండలంలో 69వ ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, మండలంలోని పాఠశాలల విద్యార్ధులందరు పాల్గోనాలని పిలుపునివ్వడం జరిగింది, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్ధులందరు పాల్గోనవచ్చని తెలిపారు, ఆటలపోటీలు నిర్వహించేందుకు కన్వీనర్‌లు అనిత రాణి, అజీజ్‌నగర్ పిడి. సుమ, కనకమామిడి. పిడి. నీరజ, పెద్దమంగళారం పిడి. తెలిపిన వివరాలు అండర్ 17, మరియు 14 విభాగాల్లో ఖో, ఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్, పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు, క్రీడా సెలక్షన్ కోసం కేటాయించబడిన స్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అజీజ్‌నగర్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు, అండర్ 14 పోటీల్లో పాల్గోనా ల్సినవారు, జనవరి 1, 2012 లోపు జన్మించిన వారు మాత్రమే అండర్ 14కు అండాల్సి ఉంటుందని, అండర్ 17కు పాల్గోనేవారు జనవరి 1 2009 లోపు జన్మించి ఉండాలన్నారు, క్రీడల్లో పాల్గోనేందుకు వచ్చే విద్యార్ధులు బోనాఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తప్పకుండా తీసుకురావాలన్నారు, ఈ కార్యాక్రమంలో పీడీలు , అనితరాణి, సుమ, నీరజ, వివిధ పాఠశాలల పీడిలు పాల్గొంటారని, మరిన్ని సందేశాల కొరకు ఫోన్‌చేయాల్సిన ఫోన్ నెంబర్లు, 8074 482273, 9246212488, తెలిపిన నెంబర్‌కు ఫోన్‌చేయాల్సిందిగా కోరారు.



## నీట్ ర్యాంకరుకు ఎమ్మెల్యే అభినందనలు

**తాండూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** ప్రభుత్వ గురుకులాల్లో చదివి ఈ మధ్య జరిగిన నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి కామినేని మెడికల్ కళాశాలలో ఉచిత ఎంబిబిఎస్ సీట్‌ను సాధించిన యాలాల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన నర్సింలు, పద్మ దంపతుల కుమారుడూ ఆదిత్య వర్ధన్‌ను తాండూరు ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని చెప్పడానికి ఆదిత్య ఉచిత ఎంబిబిఎస్ సీట్ సాధించడం నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు

## ఎటిసి సెంటర్‌లో కలెక్టర్ తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఐటిఐని కలెక్టర్ సందర్శించి ఎటిసిని పరిశీలించారు. ఈ సందర్బంగ కలెక్టర్ మనుచౌదరి ఐటిఐలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏసి సౌకర్యం ఉన్నా కంప్యూటర్ ఇన్నొవేషన్ వంటి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సెంటర్‌లోని మిషన్ గదులను ఆయన పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు..ఎన్ని ట్రేడ్‌లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క ట్రేడ్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సరిపడా బోధన సిబ్బంది ఉన్నారా అని ఆరా తీశారు. థియరీ క్లాసులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వర్క్‌షాపు రూఫ్ లీకేజీ అవుతుందని బోధన సిబ్బంది కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని అన్నారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ పర్యటనలో డిఓ శేఖర్‌రెడ్డి, సూపరిండెంట్ శైలజ, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నీటి లీకేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

## మిషన్‌భగీరథ పైపులైన్‌కు మరమ్మత్తు చేయండి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** పగిలిపోయిన మిషన్ భగీరథ నీటి పైపులైనుకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధికారులను కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలో పాత జాతీయ రహదారి పై హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకుకు ఎదురుగా మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయి గత కొన్ని రోజులుగా నీరంతా వృధాగా పోతుండటంతో మంగళవారం ఆమె చేరుకొని పరిశీలించారు. నీరు రహదారిపై పారుతుండటంతో చెత్తచెదారం చేరి మురికి గుంతగా మారి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పావని జంగయ్యయాదవ్ మిషన్ భగీరథ అధికారులకు వివరించి మరమ్మత్తులు చేయాలని కోరగా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఏఈ, హెచ్‌ఆర్‌డిసి సిబ్బంది, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు విబి.వెంకటనారాయణ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణక్యం లక్ష్మీమేఘన

### - ప్రభుత్వ ఎంబీబీఎస్ సీటు సాధించిన లక్ష్మీమేఘన

### - అభినందించిన మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థిని లక్ష్మీమేఘనను మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అభినందించారు. ఆయన స్వగ్రామం ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌కు చెందిన బాల్యమిత్రుడు బొడిగె రవీందర్‌గౌడ్ కుమార్తె లక్ష్మీమేఘన ఇటీవల జరిగిన జాతీయ ప్రవేశ పరీక్ష నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి కౌన్సిలింగ్ ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. ఈసందర్భంగా బిజెపి రాష్ట్రకార్య వర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి లక్ష్మీమేఘనను సన్మానించి మిఠాయి తినిపించారు. జాతీయ స్థాయిలో లక్షలాది మంది పోటీని దాటుకొని మట్టిలో మాణిక్యం వలె తన ప్రతిభతో మెరిసిన లక్ష్మీమేఘన ఎంబీబీఎస్ పూర్తి చేసి భవిష్యత్తులో గొప్ప వైద్యురాలుగా కావాలని తమ ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాక్షించారు. అవుషాపూర్ తాజా మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డి, నాయకులు సాయిలు, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**వికారాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** మహర్షి వాల్మీకి జయంతి సందర్బంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి, ఆధ్యాత్మిక గురువుగా నిలిచారని అన్నారు. ఆయన రామాయణాన్ని రచించి సత్యం, ధర్మం, న్యాయం, నిష్కామ సేవ వంటి విలువల ు సమాజానికి చాటిచెప్పారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, బిసి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో మహర్షి వాల్మీకి జయంతి సందర్బంగ ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ మనుచౌదరి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ మనుచౌదరి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి మహర్షివాల్మీకికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝాన్సీ రాణి, గిరిజన సంక్షేమ అధికారి పద్మజ, బిసి సంక్షేమ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, పలువురు అధికారుల దృశ్యం

# అల్వాల్‌లో నిర్వాసితులకు న్యాయం చేయాలి



..జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన సిపిఐ నాయకుల బృందం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 7 ప్రభాతవార్త :** అల్వాల్‌లో ఇళ్ల స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని మేడ్చల్ జిల్లా సిపిఐ నాయకుల బృందం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి వినతిత్రాన్ని అందజేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు సిపిఐ నాయకుల బృందం విచ్చేసి జిల్లా అదనపు కలెకర్‌ను కలిసి గుడిసెలు స్థలాలు కోల్పోయిన వారిని ఆదుకోవాలని వినతిపత్రాన్ని అందజేసి కోరారు. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని అల్వాల్‌లో పోలీస్‌స్టేషన్ పక్కన గల గ్రామ కంఠం భూమిలో గత 30సంవత్సరాలుగ గుడిసెలను వేసుకుని ఆ ప్రాంతంలో చెత్తను సేకరిస్తూ సుమారు 40మంది కుటుంబాలు జీవిస్తున్నారన్నారు. గత నెల అగ్నిమాపక శాఖ వారు ఈ భూమిని తమకు కేటాయించారని, ఒక వారం రోజుల్లో గుడిసెలను తీసివేయాలని చెప్పి వారి గుడిసెలను తొలగించారని వివరించారు. అదే సమయంలో చెత్తను సేకరిస్తున్నారని ఎవరు కూడ అద్దెకు ఇళ్లు ఇవ్వటం లేదని, స్థలం కేటాయించమంటే రెవెన్యూ అధికారులు మురికి నీరు ప్రవహించే స్థలం చూపించారని, అక్కడ నివసించలేమని చెప్పగా డబుల్‌బెడ్‌రూమ్‌లు కేటాయిస్తామని కలెక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు మాట్లాడి హామీ ఇవ్వటం జరిగిందన్నారు. ఇంత వరకు ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుడిసెల స్థలాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, ఖాళీగ ఉన్న డబుల్‌బెడ్‌రూమ్‌లను కేటాయించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు బోస్, జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్, పలువురు నాయకులు హరినాథ్, సత్యప్రసాద్, బాబు, గుడిసెవాసులు రాజయ్య, నర్సమ్మ, చందు, కుమార్, నాయకులు రవిచంద్ర, వెంకటేశ, చంద్రయ్య, జంగయ్య, జంబూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దుర్గామాత ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దసరా సందర్భంగా గురుకుల్ మైదానంలో శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరిపారు. అమ్మవారిని 9 రోజుల పాటు వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించి బాలాజీనగర్ చిన్నచెరువులో అమ్మవారి విగ్రహాన్ని క్రేన్ ద్వారా నిమజ్జనం చేశారు.

నిర్వాహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డిలు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఆకర్షణీయమైన లైటింగ్, బ్యాండ్‌మేళాలు, కళాకారులు, యువకుల నృత్యాలు, టాపాసుల శబ్దాల మధ్య అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నక్క ప్రభాకర్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సోసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసిలు కొమ్మిడి శోభారాణి, మేకల నర్సింగ్‌రావు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కీసరగుట్ట డైరక్టర్ సగ్గు అనిత, మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డిలు విచ్చేసిన నాయకులను శాలువాలతో సన్మానించారు

## రాస్తారోకో చేసిన 30 మందిపై కేసు నమోదు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై అనుమతి లేకుండా బైఠాయించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గజేసిన 30 మందిపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. పిల్లలు గొడవ పడ్డ విషయంలో సర్దిచెప్పిన సయ్యద్ అమీర్‌ను సయ్యద్ ఆలీ కొట్టి చంపారని ఆరోపిస్తూ అవుషాపూర్‌లో సోమవారం సాయంత్రం 6 గంటలకు మృతునికి సంబంధించిన 30 మంది జాతీయరహదారిపై బైఠాయించి నినాదాలు చేస్తూ వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గించగా ఘట్‌కేసర్ పోలీసులు వారిని తప్పించేందుకు ప్రయత్నం చేసి రస్తారోకో విరమించాలని ఆదేశించగా ఖాతరు చేయకుండా పోలీసుల విధులకు ఆటంకం కల్గించారు. దీంతో పోలీసులు 30 మందిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుతున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## హోటల్ నిర్వహకునిపై దాడి..

### ఇద్దరిపై కేసు నమోదు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** హోటల్ నిర్వహకునిపై దాడిచేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో జాతీయరహదారి పక్కన యాదాద్రి టిఫిన్ సెంటర్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న బోర్ల సీమన్‌పై ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించి బూతుమాటలు తిడుతూ చేతులతో కొట్టారు. బాధితుని ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన శేఖర్‌రెడ్డి అలియాస్ టింకు, మణిదీప్‌రెడ్డి అలియాస్ సన్నీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

## చిన్నారులకు నాలుగు గంటలు పనిష్మెంట్

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల వద్దకు హుటాహుటిన వచ్చి ప్రిన్సిపాల్‌ను నిలదీయడంతో విద్యార్థులను పాఠశాల లోపలికి అనుమతించారు. విద్యార్థుల బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అప్‌డేట్ చేయించడంలో ఆలశ్యమైందని తల్లిదండ్రులు వివరణ ఇచ్చారు. నాలుగు గంటల పాటు తమ బిడ్డలను గేటు బయట పడిగాపులు కాయించడం విచారకరమని పేర్కొన్నారు.

## రైతుల భూములపై రేవంత్ డేగ కన్ను

(మొదటి పేజీ తరువాయి)

పూచర్ లేకుండా చేసుకుంటున్నారన్నారు. బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ ట్రిపులార్‌లో పెద్ద రైతులు భూములు పోవడం లేదు... కేవలం సన్న, చిన్న కారు రైతుల భూములు మాత్రమే పోతున్నాయన్నారు. భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులపై ట్రిపులార్ పిడుగు పడడంతో రైతులు ఆగం అవుతున్నారన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరం





ఎల్లంపేటలో అధ్వాన్నంగా వున్న రోడ్ల దుస్థితి



(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పథం వైపు అడుగులు పడటంలేదు. అంతర్గత రహదారులు అన్నీ అధ్వానంగా మారాయి. డ్రెయినేజీ, నీటి సరఫరా వంటి కనీస మౌలిక సదుపాయాలూ అంతంతమాత్రమే. మేడ్చల్ మండల పరిధిలో ఉన్న డబిల్‌పూర్, బండమాదారం, లింగాపూర్, నూతన్‌కల్, ఎల్లంపేట, రావల్‌కోల్, సోమారం, శ్రీరంగవరం, రావల్‌కోల్ తండా, రాజబొల్లారం, రాజబొల్లారం తండా, కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి తదితర గ్రామాలు ఇటీవల ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోకి విలీనం అయ్యాయి. ఈ గ్రామాలు పట్టణ పరిపాలనలో భాగమైనప్పటికీ పల్లె సౌకర్యాలకే పరిమితమయ్యాయి. వర్షాల ధాటికి రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎక్కడ చూసినా లోతైన గుంతలు, ఎగిరిపోయిన తారు, నీటి మడుగుల మధ్య రాకపోకలు చేయాల్సి వస్తోంది. రాయిలాపూర్- డబిల్‌పూర్ రోడ్డు, మెడిసిటి చౌరస్తా - రాజబొల్లారం తండా రోడ్డు, రావల్‌కోల్, మైసిరెడ్డిపల్లి, కోనాయిపల్లి, లింగాపూర్, బండమాదారం గ్రామాల రోడ్లు కూడా నరకానికి నకళ్లుగా మారాయి. రోజూ వందలాది వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చిన్న వర్షం పడినా రోడ్డుపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దెబ్బతన్ని రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేయకుండా తాత్కాలికంగా మట్టితో నింపి వదిలేస్తున్నారు. ఒకటి, రెండు వారాల్లోనే అవి యథాస్థితికి వస్తున్నాయి. కొన్ని చోట్ల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారం తూతూ మంత్రంగా పనులు చేస్తున్నారు. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అవ్వడం మినహా ప్రజా సమస్యలకు మోక్షం లభించటంలేదు. అనేక సందర్భాలలో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించటంలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆదాయంపైనా దృష్టి

ప్రస్తుతానికి మున్సిపాలిటీ ఆదాయం ప్రధానంగా ఎల్లంపేట గ్రామం, రాజబొల్లారం, సోమారం గ్రామాల పరిధి నుంచే వస్తోంది. ఇతర గ్రామాల్లో వాణిజ్య కార్యకలాపాలు తక్కువగా ఉండటంతో పన్ను వసూళ్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు స్వంత ఆదాయ వనరులను పెంచుకునే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. హౌస్ ట్యాక్స్ సవరణలు, వ్యాపార లైసెన్సుల ఫీజులు, మార్కెట్ స్థలాల రూపకల్పన, భవన అనుమతుల ఫీజులు వంటి మార్గాల ద్వారా ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో పాటు స్వంత ఆదాయం కూడా అభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. మున్సిపాలిటీ హోదాతో తమ తలరాతలు మారతాయనుకుంటే ఏ మాత్రమూ మార్పు కనిపించటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఎక్కడ చూసినా గుంతలు... వీధి దీపాలు వెలగకపోవడం.. డ్రైనేజీలు మూసుకుపోవడం, పారిశుద్ధ్య లోపం వంటి సమస్యలతో నిత్యం సహజీవనం చేస్తున్నామని మండిపడుతున్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపల్ వ్యవస్థలో సిబ్బంది అరకొరగానే ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగం పూర్తి స్థాయిలో పని చేయటంలేదు. దీంతో నిర్మాణాలకు సంబంధించి అనుమతులు, పరిశీలన, పర్యవేక్షణ వంటి అంశాలలో జాప్యం అవుతోంది. ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని పలు మార్లు వివిధ పార్టీల నాయకులు అధికారులకు సూచించారు. ఇప్పటికైనా తమ ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులను ప్రారంభించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రాంతానికి రాజకీయంగా పెద్ద దిక్కుగా ఉన్న మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని కోరుతున్నారు.

# కొమురంభీమ్ వర్ధంతి వేడుకలు



కొమురంభీమ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 7, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్‌లో కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా సంబంధిత అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కొమురం భీం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో జిల్లా అధికారులు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పద్మజ, జిల్లా షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, బిసి సంక్షేమ అధికారి ఝాన్సీ రాణి, రెవెన్యూ సిబ్బంది సంతోష్‌కుమార్, పలువురు ఉద్యోగులు పాల్గొని కొమురం భీం వర్ధంతి సందర్బంగ నివాళులు అర్పించారు.

**వికారాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** కొమురంభీమ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం ఐడిఓసి నందు ఏర్పాటు చేసిన కొమురం భీమ్ 65 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అరిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డిఆర్ఓ మంగీ లాల్, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ...



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నివాళులు అర్పించిన జిల్లా అధికారుల దృశ్యం